కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 10, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఖమ్మం జిల్లాకు మరో రెండు

# పామాయిల్ ఫ్యాక్టరీలు

### టీఎస్ ఆయిల్ ఫెడ్ నుండి ఒకటి, గోద్రెజ్ కంపెనీ నుండి మరొకటి

- ఇప్పటికే 120 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేస్తున్న 2 ఫ్యాక్టరీలు
- మరో 120 మెట్రిక్ టన్నుల కెపాసిటీతో అందుబాటులోకి పరిశ్రమలు
- ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాలకు చేరువలో ఆయిల్ పామ్ సాగు
- సత్ఫలితాలిస్తున్న తెలంగాణ సర్కారు ప్రోత్సాహం
- దేశానికి ఆదర్శంలా మారిన తెలంగాణ ఆయిల్ పామ్ సాగు
- కెరటం న్యూస్ ఇంటర్వ్యూలో జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జి.అనసూయ

5లో

## వృత్తిదారులను ఆదుకున్నది

# బీఆర్ఎస్ ప్రభుత్వం

- ప్రతినెలా నియోజకవర్గంలో 300 మందికి పంపిణీ
- చెక్కుల పంపిణీలో కమల్ రాజు

మధిర, కెరటం న్యూస్

వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్నదని, ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతి నెలా పంపిణీ చేయనున్నామని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ గారు అన్నారు. మధిర వర్తక సంఘం కళ్యాణ మండపంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో మధిర నియోజకవర్గంలో 300 మందికి ఒక్కక్కరికి లక్ష రూపాయిల చొప్పున మంజూరు అయిన బిసి కుల మిగతా 2లో..





## ప్రజల చెంతకు

# ప్రజాశాంతి పార్టీ

- 12న ఖమ్మంలో పార్టీ అధినేత కెఏ పాల్‌తో పార్టీ కార్యాలయం ప్రారంభం
- విలేకరుల సమావేశంలో ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డి ప్రకాష్

ఖమ్మం, ఆగస్టు 9, కెరటం న్యూస్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా శాంతి పార్టీని ప్రజలకు చేరువులో ఉంచేందుకు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రజా శాంతి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డి. ప్రకాష్ అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాశాంతి పార్టీ మిగతా 2లో..

## గిరిజనుల్లో జోష్ నింపిన

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- రఘునాథపాలెం మండలంలో గిరిజనులతో కలిసి నృత్యం
- నేడు మణుగూరులో పర్యటన

రఘునాథపాలెం, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గిరిజనుల్లో జోష్ నింపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. ఉత్సవాల్లో భాగంగా గిరిజనులతో కలిసి కోలాట నృత్యం చేసి వారిలో జోష్ నింపారు. వారితో సెల్ఫీలు దిగుతూ.. కరచాలనం చేస్తూ ఉత్సహపరిచారు. గిరిజనుల సంప్రదాయ వంటకాలను అరగించి సంతృప్తి మిగతా 2లో..





## వృత్తిదారులను ఆదుకున్నది
# బీఆర్ఎస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)

వృత్తిదారులకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ.. ఇంత అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఎప్పుడైనా చూసారా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పాలించిన అనేక ప్రభుత్వాలు సంక్షేమంలో కేవలం కంటితుడుపు చర్యలకే పరిమితం అయ్యారని, కానీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు విరివిగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని వివరించారు. కుల వృత్తులకు రుణాలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయంను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు తెలిపారు ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని, ఈ పథకం కోసం జిల్లాలో ప్రతి తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని వాటిలో దరఖాస్తులను అందజేయాలని చైర్మన్ కమల్ రాజ్ వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం క్రింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్,చింతకాని, మధిర,ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు
# ప్రజాశాంతి పార్టీ

(మొదటిపేజీ తరువాయి..)

అధినేత కేఏ పాల్ ప్రజాశాంతి పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ నెల 12న ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో ప్రజాశాంతి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేందుకే పథకాలు పెట్టి ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని తమపార్టీ ఆధ్వర్యంలో ఇతర దేశాల నుండి కొన్ని కంపెనీలను హైదరాబాదుకు పిలిపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించేందుకుగాను అక్టోబర్ 2న హైదరాబాదులో మీటింగ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం కో-ఆర్డినేటర్ విఠల్ కుమార్, జి నాగరాజు పాల్గొన్నారు.

## గిరిజనుల్లో జోష్ నింపిన
# పొంగులేటి

(మొదటిపేజీ తరువాయి..)



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజనుల సమస్యలన్నింటిని పరిష్కారించేందుకు పార్టీ తరుపున తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**నేడు మణుగూరులో పొంగులేటి పర్యటన**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, పార్టీ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పినపాక నియోజకవర్గంలో గురువారం పర్యటించనున్నారు. ఈ మేరకు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో కలిసి మధ్యాహ్నం 03.00 గంటలకు మణుగూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తారు. కావున పినపాక నియోజకవరానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాయం కోరారు.

## రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను
# తక్షణం విరమించుకోవాలి

ఖమ్మం టౌన్ కెరటం న్యూస్



అఖిల భారత కార్మిక సంఘాల పిలుపులో భాగంగా ఖమ్మంజిల్లాలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు, ఐయన్ టియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం ధర్నా చౌక్ లో పాత కలెక్టరేట్ ముందు మహాపడవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు ఐఎఫ్ టీయు జిల్లా కార్యదర్శి జి రామయ్యలు పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో గత 9 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారని యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. దేశంలో నయా ఉదారవాద విధానాలు, సంస్కరణల అమలు వల్ల ఆర్థిక అసమానతలు తీవ్రమౌతున్నాయి. ఆర్థిక మాంద్యం మరింత ఉధృతం అవుతుంది. ఉపాధి కల్పన స్థంబించి నిరుద్యోగం పెరిగింది. సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుపడుతుంది. సంపద 40 శాతానికి పైగా 1శాతం సంపన్నుల వశం అవుతుంది. ఒక్క సంవత్సరంలోనే శతకోటీశ్వరుల సంఖ్య 102 మంది నుండి 166 మందికి పెరిగిందని వారు పేర్కొన్నారు. దీనికి భిన్నంగా 23 కోట్ల మంది ప్రజలు ఆకలి, దారిద్ర్యంలోకి దిగజారారు. కార్మికవర్గంతో పాటు రైతు - వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలు సైతం దోపిడీకి గురౌతున్నారు. దీంతోపాటు పాలక వర్గాలు కులం, మతం, ప్రాంతం, లింగం, జాతి, భాష తదితర భావోద్వేగాలను ఉపయోగించుకుంటూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఆర్థిక ప్రయోజనాలతో పాటు రాజకీయ ప్రయోజనం కూడా పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను వాటాల విక్రయంతో పాటు ఆ సంస్థల మిగులు భూములను అమ్మడా నికి బరితెగించింది. ఉద్యోగుల భవిష్యనిధి (పి.ఎఫ్) పై వడ్డీ తగ్గించాలనే ప్రతిపాదనలు చేసింది.



పి.ఎఫ్ నిధులతో సహాఇన్సూరెన్స్, బ్యాంకింగ్ లలో వాటాలను షేర్ మార్కెట్లో పెట్టి ఆదానీ లాంటి కార్పొరేట్లుకు లబ్ధిచేకూరేలా నిర్ణయించింది. విలువైన జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు, రైళ్ళు, పవర్స్, స్టేషన్లు, గ్యాస్ పైపైన్లు తన అనుయాయులకు కట్టబెడుతూ దేశ సంపదను లూఠీ చేస్తున్నది. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాట ధాటికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సరం దాటింది. అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తున్నది. విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నది. దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు 9 సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదు. పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దేశంలో బిజెపి పాలన అధ్వాన్నంగా తయారైంది. ప్రపంచ దేశాల ముందు భారత దేశ ప్రతిష్ట మంటగలిసిపోతున్నా స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నది. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కళ్యాణం వెంకటేశ్వర రావు, తుమ్మ విష్ణువర్ధన్, గాదె లక్ష్మీనారాయణ,తోటరామాంజనేయులు, ఆవుల అశోక్, పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, పిట్టల మల్లయ్య, సుధాకర్ రెడ్డి, అప్పారావు, పి రమ్య,సిహెచ్ సీతామాలక్ష్మి పాల్గొన్నారు.

## పౌర హక్కుల కోసం పోరాడిన
# జహీర్ అలీ ఖాన్‌కు జోహార్లు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ అమరుల స్తూపం వద్ద సియాసత్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీర్ అలీ ఖాన్‌కు నివాళులర్పించిన వివిధ ప్రజాసంఘాల ఉద్యమ నాయకులు పీడిత ప్రజల కోసం, పౌర హక్కుల కోసం, ప్రజాస్వానికి తెలంగాణ కోసం నిరంతరం పోరాడి నిలబడిన వ్యక్తి. తుది శ్వాస వరకు హక్కుల కోసం మత ఉన్మాదానికి వ్యతిరేకంగా, ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతు ముఖ్యంగా మైనార్టీలుగా ఉన్న ముస్లింలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు తెలంగాణ ఉద్యమంలో అనేకమందిని ఉద్యమం వైపు నడిపించారు. నిన్న గద్దర్ అన్నకు అత్యంత స్నేహితు డైన తను అంతిమయాత్రలో చివరి వరకు ఉండి అస్తవ్యస్తతకు గురై తొలి శ్వాస విడిచారు. వారి యొక్క ఉద్యమ స్ఫూర్తిని పోరాటపటమను ప్రతి ఒక్కరూ ముందు తీసుకపోవడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ప్రసేన్, గుంతేటి వీరభద్రం, డాక్టర్ కె వి కృష్ణారావు, ఖదీర్, చిర్ర రవి, ప్రభాకర చారి, అబ్దుల్ రెహమాన్,జావద్, షేక్ నజీమా, డాక్టర్ ఖిజర్, ముధసి ర్, పేల్లూరి విజయ్ కుమార్, కాసిం, జమాలుద్దీన్, తేల్లూరి వెంకట్, శ్రీను, పాగి వెంకన్న తదితరులు నివాళులర్పించారు.



# తొమ్మిదేండ్ల పాలనలో కేంద్రం విఫలం

- రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- అవిశ్వాస తీర్మానానికి బలపరుస్తున్నాం
- లోక్‌సభ చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు



న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

తొమ్మిదేండ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు విమర్శించారు. మోదీ సర్కారుపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ తరపున ఆయన బుధవారం సభలో మాట్లాడారు. తొలుత అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపుతున్నట్టు వెల్లడించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైందని. దేశంలో చిన్న, పెద్ద రాష్ట్రాలు వున్నాయని అన్నారు. అయితే, కేంద్రం కొన్ని రాష్ట్రాలకే సహకారం అందజేస్తుందని చాలా రాష్ట్రాలకు ఏమాత్రం సహకారం ఇవ్వడం లేదన్నారు. కేంద్రం ప్రతి ఒక్క రాష్ట్రాన్ని సమ దృష్టితో చూడాలన్నారు. రాష్ట్రాల భద్రత కేంద్రం బాధ్యత అని గుర్తు చేశారు. గత తొమ్మిది సంవత్సరాల్లో సీఎం కేసీఆర్? సారథ్యంలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తారని, ఇదే సభలో ప్రవేశపెట్టి అమలు చేసిన విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. విభజన హామీలలో భాగంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి అంటే అక్కడ వ్యాగన్ రిపేర్ యూనిట్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. కోచ్? ఫ్యాక్టర్ గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలించారని అన్నారు. ఐఐఎం ఇవ్వలేదని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి, ఆ హామీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు మంజూరు చేశారని, కానీ తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకపోవడానికి కారణం ఏంటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర విషయం ఎందుకు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని నిలదీశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రతి ఒక్క జిల్లాకు ఒక్కొక్క నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలనీ గత 9 సంవత్సరాల్లో సీఎం కేసీఆర్? తో పాటు తాను కూడా పలుమార్లు కేంద్రానికి లేఖలు రాశానని వివరించారు. లోక్ సభలో పలుమార్లు ఈ విషయమై మాట్లాడినట్లు గుర్తు చేశారు. అయినా, చట్ట ప్రకారం ప్రతి ఒక్క జిల్లాకు నవోదయ విద్యాలయాలు ఇవ్వాల్సి ఉండగా ఒక్కటి కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. ఐ.టీ.ఐ.ఆర్ తెలంగాణ రాష్ట్రానికి మంజూరు అయితే దానిని రద్దు చేసి వేరొక్క రాష్ట్రానికి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం కక్ష్య పూరితంగా వ్యవహరించడం సరికాదు అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పథకాలను కేంద్రం కాపీ

తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్నా కొన్ని పథకాలను కేంద్రం కాపీ కొట్టి అమలు చేస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం లోని రైతులకు రైతుబంధు ద్వారా ఎకరాకు పది వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నారని ఈ పథకాన్ని కేంద్రం కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ యోజన కింద ఎకరానికి 6 వేలు ఇస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో పుట్టిన రైతు బిడ్డగా చిన్నప్పటి నుండి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు వరకు తాగునీటి కోసం ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. ఎండాకాలం వచ్చింది అంటే మార్చి నుండి జులై వరకు మంచి నీటి కోసం కష్టాలు వర్ణనాతీతం ఉండేదన్నారు. కేసీఆర్? సీఎం అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామన్నారు. ఇదే పథకాన్ని కేంద్రం కాపీ కొట్టిందని%"%హర్ ఘర్ జల్ పేరుతో ప్రవేశ పెట్టారన్నారు. ఇదే లోక్ సభలో పెద్ద రాష్ట్రాల్లో ఇంటింటికి తాగు నీరు అందిస్తున్న రాష్ట్రం ఏది అని ప్రశ్నిస్తే సంబంధిత మంత్రి సమాధానం ఇస్తూ ఇంటింటికి త్రాగు నీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని తెలిపారన్నారు. ఈ మిషన్ భగీరథ పథకానికి 24,000 కోట్లు నిధులు ఇవ్వాలి అని నీతి ఆయోగ్ సిఫారసు చేసిన నేటికీ నిధులు ఇవ్వలేదు అన్నారు. దేశం లో ప్రతి రాష్ట్రానికి హర్ ఘర్ జల్ పథకానికి నిధులు ఇస్తూ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం నిధులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.

## 24 గంటలు విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం

దేశంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అన్నారు. ఇదే విధంగా కేంద్రం కూడా ప్రతి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలి అన్నారు. అమెరికా లో అయినా పవర్ కట్ అవుతుంది ఏమో కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఏ ఒక్క రోజు కరెంటు కోతలు వుండవన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడక ముందు రాష్ట్రము అంధకారంలో ఉండని తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత 18,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసాము అని తద్వారా విద్యుత్ కొరత లేకుండా అయ్యింది అన్నారు. వరి ఉత్పత్తిలో దేశం లో నెం.1 వరి ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రాన్ని కూడా వెనుకకు నెట్టి వేసి తెలంగాణ రాష్ట్రం దేశం లో నెం.1 గా ఉందని, తెలంగాణ రాష్ట్రం రాక మునుపు రెండు లక్షలు వున్నా ఎకరం ఇప్పడు ముప్పై లక్షలు అయ్యిందన్నారు. పర్ క్యాపిటా ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని కేంద్ర ప్రభుత్వ మద్దతు లేకపోయినా సరే మేము నెంబర్ 1 కి చేరుకోగలిగాం అని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం అనేక అంశాల్లో విఫలమైంది పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బీజేపీ ప్రభుత్వ హాయంలో బాగా పెరిగాయిని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అన్నారు. బీజేపీ ప్రభుత్వ హాయం లో దేశంలో నిరుద్యోగ సమస్య బాగా పెరిగిపోయిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాము అని ఈ తొమ్మిది సం"లో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదన్నారు. మేము ఎన్డీఏ కాదు.. ఇండియా కూటమి కూడా కాదని మాది భారత రాష్ట్ర సమితి అని మేము దేశ ప్రజలతో ఉన్నాము అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన విషయంలో ప్రపంచంలో భారత్ తలదించుకోవాల్సి వస్తోందని సుప్రీంకోర్టు కూడా ముగ్గురు మాజీ జడ్జిలతో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. 15వ లోక్‌సభ సమయంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాశ్మీర్‌లో జరిగిన హింసపై అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని స్వర్గీయ సుష్మ స్వరాజ్‌తో పాటు మేము డిమాండ్ చేశామని అదే రీతిలో ఇప్పుడు మణిపూర్‌కు అఖిలపక్ష బృందాన్ని కేంద్రం తీసుకెళ్లాలి అని డిమాండ్ చేసారు. కేంద్రం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని అందుకే కేంద్రం పైన అవిశ్వాస తీర్మానానికి ఈ సందర్భంగా మద్దతు తెలుపుతున్నాము ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు.

# మణిపూర్ ఆదివాసీలపై హింస ఆపాలి..

- నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలి




భద్రాచలం, కెరటం న్యూస్

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో నేతలు మణిపూర్‌ఆదివాసీలపై జరుగుతున్న హింసను ఆపాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలని పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సమ్మక్క డిమాండ్ చేశారు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సభ నిర్వహించారు ముందుగా కొమరం భీం చిత్రపటానికి సర్పంచ్ సమ్మక్క మాజీ ఎమ్మెల్యేలు కుంజా బుజ్జి చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ సోంది నారాయణ సున్నం రాజయ్య చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ కనితి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా టీఏజీఎస్ చర్ల మండల కనితి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడారు ఆదివాసీ చట్టాలు హక్కుల పైన కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దాడి చేస్తుందని విమర్శించారు కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ చట్టం వల్ల గ్రామ సభకు పెస చట్టానికి ఉన్న అధికారాలు మొత్తం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు అటవీ సంపదను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తుందని విమర్శించారు మణిపూర్ రాష్ట్రంలో విస్తారంగా ఉన్న లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసమే మణిపూర్లో ఆదివాసీల పైన బిజెపి హింసను ప్రోత్సహిస్తుందని విమర్శించారు ఆదివాసి హక్కులు రక్షణ కోసం సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు టీ ఏ జి ఎస్ జిల్లా నాయకులు కారం నరేష్ సుబ్బంపేటలో సర్పంచ్ ఏకా సుజాత జిల్లా నాయకులు కొమరం కాంతారావు యూటీఎఫ్ మండల అధ్యక్షులు రాంబాబు చర్ల విజయ కాలనీలో టీఏజీఎస్ నాయకురాలు వరలక్ష్మి అయిత్వ మండల కార్యదర్శి సమ్మక్క ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణలో సభలు నిర్వహించారు గ్రామంలో టీఏజీఎస్ నాయకులు శ్యామల చంద్రం సిఐటియు నాయకురాలు శ్యామల సమ్మక్క వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణతో పాటు సభను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ టీఏజీఎస్ నాయకులు చిలకమ్మా కృష్ణ రమేషు మండల కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు సిఐటియు మండల నాయకులు పామర్ బాలాజీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు షారోని సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు టీఏజీఎస్ నాయకులు కుంజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ రాసిన మరణ శాసనం



- వైద్య ఖర్చులకు డబ్బుల్లేక చిరుద్యోగి పద్మ మృతి
- దయనీయంగా మారిన అంగన్ వాడీ హెల్పర్ పద్మ కుటుంబం
- అనాదలుగా మారిన ఇద్దరు చిన్నారులు
- పద్మ మృతికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ సంతాపం
- పద్మ కుటుంబానికి అండగా ఉంటామని హామీ





ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మాయదారి డెంగ్యూ పచ్చని కుటుంబంలో చిచ్చు రేపింది. చిరుద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ అష్టకష్టాలు పడుతున్న ఓ మహిళ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ప్రయివేటు హాస్పిటల్స్ కు వెళ్లేందుకు డబ్బుల్లేక చివరికి తనువు చాలించిన హృదయ విధారక ఘటన ఇది. అనుకోని విధంగా ప్రాణాంతక మహమ్మారి డెంగ్యూ తో పోరాడలేక ఆ మహిళ చివరికి దయనీయ స్థితిలో తనువు చాలించింది. ఫలితంగా నవ మాసాలు మోసి, కనీ, అల్లారు ముద్దుగా పెంచిన తన ఇద్దరు చిన్నారులను వదిలి ఈ లోకం వీడింది. పద్మ మృతి వార్త తెలియగానే టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ హుటాహుటిన మృతురాలి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబానికి పూర్తిగా అండగా నిలిచారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పలువురిని కంటతడి పెట్టించిన ఈ విషాద ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ సెంటర్ లో హెల్పర్ గా పని చేస్తున్న పద్మ గత మూడు రోజుల క్రితం నుంచి డెంగ్యూ జ్వరం భారిన పడి వైద్యానికి డబ్బు లేక బుధవారం ఆమె తుదిశ్వాస విడిచారు. నిరుపేద కుటుంబానికి చెందిన అంగన్వాడీ హెల్పర్ పద్మ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందలేక మృతి చెందినది. పద్మ నివాసం ఉంటున్నది అద్దె ఇంట్లో కావటం తో ఆరుబయట ఆమె మృతదేహాన్ని ఉంచి అంత్యక్రియలు నిర్వహించే దుర్భర పరిస్థితి ఏర్పడటంతో పలువురు కంట తడి పెట్టారు. పద్మ కు ఇద్దరు సంతానం. ఇద్దరు కూడా 8 ఏళ్లలోపు చిన్నారులు కావడంతో సదరు మహిళలు కన్నింటి పర్యంతం చెందారు. టీఎన్జీవోకు అనుబంధంగా ఉన్న అంగ న్వాడీ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి సమాచారం మేరకు తొలుత టీఎన్జీవో యూనియాన్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి ,కార్యదర్శి స్వప్న, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్ధా రామకృష్ణలతో కలిసి పద్మ బౌతికాయన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. పద్మ మృతికిపద్మ అంత్యక్రియలకు తక్షణ సహాయంగా రూ.10 వేలు అందజేసి ఔదార్యం చాటు కున్నారు. అనంతరం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తో ఫోన్లో పద్మ మృతి గూర్చి తెలపడమే కాకుండా,వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరినట్లు చెప్పారు. డీఎస్డ బ్ల్యూఓ సుమతో కూడా మాట్లాడారు. అంగన్వాడీ హెల్పర్లు చ ని పో తే ప్రభుత్వం నుంచి ఎ విధమైన తోడ్పాటు లభిం చదని తెలిసి నిర్ఘాంత పోయారు. సమస్యను పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి డబల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించవలసినదిగా అలాగే వారి పిల్లలకు అండగా ఉండవలసినదిగా కోరినారు. తక్షణమే స్పందించిన పాలేరు ఎమ్మెల్యే హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకోగానే పద్మ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే తెలిపినట్లు అఫ్జల్ హసన్ అన్నారు. అలాగే పద్మ మృతి,ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి గూర్చి తాను కూడా సభ్యుడైన మిత్రా ఫౌండేషన్ ఛైర్మెన్ కురివేళ్ళ ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లగా మిత్రా ఫౌండేషన్ తరపున పద్మ పిల్లలకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లలో విధులు నిర్వహించే అంగన్వాడీ లు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ స్కీమ్ లలో భాగస్వామ్యమవుతూ, విఆర్ఏ ల వ్యవస్థ అనంతరం బిఎల్ఓ డ్యూటీలు కూడా తామే నిర్వహిస్తున్నారని తెలిపారు. వెట్టి చాకిరీ చేస్తున్న అంగన్వాడీ హెల్పేర్ ల జీతం చాలా తక్కువ (8000)అన్నారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగ భద్రత ,వైద్య సహాయ సౌకర్యం లేకపోవడం బాధాకరం అన్నారు. పద్మ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ అలాట్ అయినప్పటికీ అంగన్వాడీ హెల్పర్ ప్రభుత్వ ఉద్యోగమని రిజక్ట్ కావడంతో, అద్దె ఇంట్లో అంత్యక్రియలు నిర్వహించే దుస్థితి ఏర్పడింద న్నారు. అదేవిధంగా డీఎస్ డబ్ల్యూయుఓ జిల్లా ఆఫీసర్ సుమ కు, పద్మ మృతిని తెలియపరిచి ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ ఏమైనా ఉన్నాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల మంది ఉన్న అంగన్వాడీ హెల్పర్లు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసే ప్రక్రియలో కీలకంగా వ్యవహరిస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరం అన్నారు.తక్షణమే జీతాలు కనీసం ఇరవై వేల (20000 )రూపాయలకు పెంచి, హెల్త్ కార్డు మంజూరు చేయాలని, చనిపోయిన లేదా పదవి విరమణ పొందిన హెల్పర్లకు రూ 5లక్షలు చెల్లిచాలని ప్రభుత్వానికి అఫ్జల్ హసన్ విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ హెల్పర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి రాష్ట్ర నాయకత్వం ద్వారా విజ్ఞప్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్,టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ ల సహకారంతో ప్రభుత్వం దృష్టికి అంగన్వాడీ హె ల్పర్ల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అఫ్జల్ హసన్ తెలిపారు. పద్మ అంత్యయక్రియల కార్యక్ర మంలో టీఎన్జీవో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి ఈ స్వప్న మెడికల్ ఫోరమ్ అధ్య క్షులు బుద్ధా రామకృష్ణ, అంగన్వాడీ టీచర్ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, విజయలక్ష్మి, లత, షకీరా, రమ ణ, రాజ్యలక్ష్మి, రేణుక, నాగేంద్ర, అక్తర్ బేగంలు సుమారు 200 మంది అంగన్వాడీ హెల్పేర్ లు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న బీజేపీ

- కాషాయ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా గిరిజన తెగలు ఐక్యంగా పోరాడాలి
- ఖమ్మం బంజారా భవన్ వద్ద ఘనంగా ప్రపంచ గిరిజన దినోత్సవం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

దేశవ్యాప్తంగా గిరిజన తెగలపై దాడులు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూన్న కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపై గిరిజన తెగలు ఐక్యంగా పోరాడాలని గిరిజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం బంజారా భవన్ వద్ద తెలంగాణ గిరిజన సంఘం, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, సేవాలాల్ సేన, తెలంగాణ గిరిజన సమైక్య, తెలంగాణ ఎరుకల హక్కుల పోరాట సంఘం, ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అధ్యక్షతన గిరిజనులకు చిహ్నం అయిన ఆకుపచ్చ జెండాను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ బస్కినాయక్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా జరిగిన సభలో భూక్యా వీరభద్రం, బానోతు బస్కినా యక్ బానోతు కిషన్ నాయక్ ,దరావత్ రామ్మూర్తి నాయక్ బోడ వీరన్న నాయక్, మొగ లి నాగేశ్వరరావు, రిటైర్ ఆర్టీ సీ డిఎం భానోత్ రామ్మూర్తి నాయక్ లులి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి గిరిజనుల జీవన విధానంపై విద్య వైద్యం భూమి ఉపాధి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన పాలకులు పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధిస్తామని భవిష్యత్తులో అన్ని తెగలు ఐక్యంగా కొమరం భీమ్, బిర్సా ముండా, సేవాలాల్ మహారాజ్, ఠాను నాయక్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, వివిధ సంఘాల నాయకులు భూక్యా కృష్ణ, గుగులోతు కుమార్ నాయక్, భానోత్ చంద్రం నాయక్, బానోత్ మోతిలాల్ భానోత్ తారాభాయి బానోతు శ్రీకాంత్, బానోతు కోటేశ్వరరావు బోడా రమేష్ భూక్యా రామకృష్ణ, తేజవత్ అనిల్ కుమార్, గుగులోతు రాంబాబు, ధరావత్ వీరన్న నర్సింహారావు, భూక్యా శ్రీను, గుగులోత్ నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లాకు మరో 2 పామాయిల్ ఫ్యాక్టరీలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

**ఆయిల్ పామ్ సాగులో** యావత్ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. పామాయిల్ వినియోగం, భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను అంచనా వేసిన తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందజేస్తూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు కృషిచేస్తోం దని ఖమ్మం ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి జి. అనసూయ తెలిపారు. ఈ క్రమంలోనే ఖమ్మం జిల్లాలో త్వరలోనే మరో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు నిర్మాణం కానున్నాయని ఆమె కెరటం న్యూస్‌కు తెలిపారు. అందులో ఒకటి తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీఎస్ ఆయిల్‌ఫెడ్ నుండి ఒక పరిశ్రమ కాగా, మరొకటి ప్రయివేటు గోద్రేజ్ కంపెనీ నుండి మరో ఫ్యాక్టరీని నిర్మాణం చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయని ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి జి. అనసూయ స్పష్టం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని వేంసూరు, కొణిజర్ల మండలాల్లో త్వరలోనే నిర్మాణం కానున్న పామాయిల్ పరిశ్రలు, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల రాయితీల గురించి జిల్లా అధికారిణి జి.అనసూయ కెరటం న్యూస్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె వెల్లడిరచిన వివరాల ఇలా ఉన్నాయి..



## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాలకు చేరువలో ఆయిల్ పామ్ సాగు

ఇప్పటికే ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 2006లో గంటకు 30మెట్రిక్ టన్నుల కెపాసిటీతో అశ్వారావుపేటలో ఒక పరిశ్రమ, గంటకు 90 మెట్రిక్ టన్నుల కెపాసిటీతో 2017 లో అప్పారావుపేటలో మరో అత్యాధునిక పామాయిల్ పరి శ్రమ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ సర్కారు రైతులకు అధికంగా ప్రోత్సా హం ఇస్తుండటంతో పాటు రాయితీలు, అధిక ధరలు చెల్లిస్తుండటంతో రైతులను జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సమన్వయం చేస్తూ రైతుల్లో అవగాహన కల్పిస్తూ ఆయిల్ పామ్ సాగును గణనీయంగా పెంచేందు కు కృషిచేస్తున్నా రని జి.అనసూయ తెలిపారు. ఈ క్రమం లోనే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఇప్పటికే సుమారు లక్ష ఎకరాల వరకూ ఆయిల్ పామ్ సాగవుతోందన్నారు.

## ఖమ్మం జిల్లాకు మరో రెండు పామాయిల్ ఫ్యాక్టరీలు..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ ప్రోత్సాహంతో నానాటికీ పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగుతో రానున్న కాలంలో ముడి చమురును తీసేందుకు గాను ఇబ్బందులు ఎదురుకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీఎస్ ఆయిల్‌ఫెడ్ ద్వారా గంటకు 60మెట్రిక్ టన్నుల కెపాసిటీతో వేంసూరు మండలంలోని కల్లూరుగూడెం వద్ద మూడో పామాయిల్ పరిశ్రమను నెలకొల్పేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయని జి. అనసూయ తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ వీపీ గౌతమ్, ఉద్యాన శాఖ కమిషనర్ హనుమం తరావు సూచనలు, సలహాలతో, హార్టి కల్చర్ ఏడీ అనిత, జిల్లా ఉద్యాన అధికారులు కే.మీనాక్షి, పి.అపర్ణ, ఏ.వేణు, ఎన్.నగేశ్ తదితరుల సహకారంతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు గురించి రైతుల్లో అవగాహన కల్పించి సాగును పెంచేందుకు కృషిచేస్తున్నామని జి.అనసూయ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సుమారు లక్ష ఎకరాల సాగుకు చేరువలో ఆయిల్ పామ్ ఉండటంతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సర్కారు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటోందన్నారు.

## సత్ఫలితాలిస్తున్న తెలంగాణ సర్కారు ప్రోత్సాహం: జీ.అనసూయ (ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి)



ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో యావత్ భారతదేశంలోనే ఏపీ మొదటి వరుసలో ఉండగా తెలంగాణ రెండో స్థానంలో ఉంది. తెలంగాణలోనూ ప్రస్తుతం ఖమ్మం, భద్రాద్రి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ఎక్కువగా సాగవుతోంది. అందులోనూ రాష్ట్రంలోనే ఖమ్మం, భద్రాద్రిజిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు ముందు వరుసలో ఉందని జి.అనసూయ తెలిపారు. ఒక పామాయిల్ పరిశ్రమ నెలకొల్పాలంటే కనీసం 15వేల ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణంలో ఉండాల్సి ఉంది. ప్రస్తుతం రెండు జిల్లా ల్లో కలిపి సుమారు 1లక్ష ఎకరాలకు సాగు పెరగడంతో రెండు పరిశ్రమలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న తెలంగాణలో రెండు ఫ్యాక్టరీలుండగా అవికూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కావడం గమనార్హం. తాజాగా వేంసూరులో టీఎస్ ఆయిల్‌ఫెడ్ మూడో పరిశ్రమను నెలకొల్పేందుకు వేగంగా ఏర్పాట్లు చేసుకుంటోంది. ప్రముఖ ప్రయివేటు దిగ్గజ కంపెనీగా చెప్పుకునే గోద్రెజ్ తన ఫ్యాక్టరీని కొణిజర్ల మండలం అంజనాపురం వద్ద తొలి పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. భూసేకరణలో ఉన్న గోద్రెజ్.. ఏర్పాట్లు పూర్తికాగానే నిర్మాణం కానున్నట్టు తెలుస్తోంది.

## దేశంలోనే నెంబర్ వన్ టీఎస్ ఆయిల్ ఫెడ్: ఆకుల బాలకృష్ణ (టీఎస్ఆయిల్ ఫెడ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డివిజినల్ మేనేజర్)



ప్రస్తుతం భారతదేశంలో ఏపీ, తెలంగాణ, కర్నాట క, గోవా, తమిళనాడు, కేరళ, మిజోరాం, అస్సాం తదితర రాష్ట్రాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉన్నప్పటికీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో కొనసాగుతున్నాయని టీఎస్ ఆయిల్ ఫెడ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ ఆకుల బాలకృష్ణ కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు. సరిగ్గా సముద్రమట్టానికి సమాంతరంగా, గాలిలో తేమ శాతం సరిపోయేలా, రేగడి నేలలు, సమతుల్యమైన వాతావరణం అన్ని కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయిల్‌పామ్ సాగుకు వరంలా మారిందన్నారు. సారవం తమైన నేలలు, చక్కని వాతావరణం కారణంగా ఓఈఆర్ (ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్) కూడా దేశంలో ఎక్కడా లేనంతగా 19.32శాతం ఉండటంతో తెలంగాణ ప్రభు త్వం రైతులకు ప్రోత్సాహ కాలు అందజేస్తోందన్నారు. ఆయిల్ శాతం ఎక్కువగా ఉండటంతో దేశంలోనే తెలం గాణలోని ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పండిన పామాయిల్ గెలలకు మంచి గిరాకీ ఉంటోంది. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.13,091తో పాటు దూర ప్రాంతాలను బట్టి ట్రాన్స్‌పోర్ట్‌కు రూ.370 నుండి రూ.1200లు చెల్లిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో టీఎస్ ఆయిల్ ఫెడ్‌దే సింహభాగమని తెలిపారు.